క్లుప్తంగా

విద్యాసాగర్‌రావుకు జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ


పరామర్శిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ వసంత

కథలాపూర్: మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు చీటి విద్యాసాగర్‌రావును జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, కరీంనగర్ చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు శనివారం వేర్వేరుగా పరామర్శించారు. విద్యాసాగర్ రావు భార్య విజయమ్మ 12 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో విద్యాసాగర్‌రావును పరామర్శించారు. వారి వెంట ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, గుండారపు గంగాధర్, గోపు శ్రీనివాస్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం


పరామర్శిస్తున్న డాక్టర్ సంజయ్

కోరుట్ల రూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామానికి చెందిన అమందు గంగాధర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రెండు రోజుల క్రితం తుమ్మల పురుషోత్తం అనే గీత కార్మికుడు ప్రమాద వశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతు బంధు, గీతా కార్మిక బంధు త్వరగా అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఎంపీటీసీ గుగ్గిళ్ల ప్రియాంక, నాయకులు గుగ్గిళ్ల సురేశ్ గౌడ్, ప్రశాంత్, నరేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సహారా డిపాజిట్ దారుల ఆందోళన


ఆందోళన చేస్తున్న డిపాజిట్ దారులు

కోరుట్ల: సహారా ఇండియా పరివార్ కోరుట్ల బ్రాంచ్ ఏజంట్లు, డిపాజిట్ దారులు శనివారం కోరుట్ల కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.తమ డిపాజిట్ల కాల పరిమితి ముగిసినప్పటికీ డబ్బులు చెల్లించటం లేదన్నారు. ఈ సందర్భంగా సహారా అధినేత సుప్రభాతా రాయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని డిపాజిట్ దారుల సొమ్ము తిరిగి ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో బైండ్ల నారాయణ, జక్కం గణేష్, ముత్యాల నరేష్, టి. రామస్వామి, వి. ప్రసాద్, రాజ్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో వెల్ బేబీ షో

రాయికల్: పట్టణంలోని 8వ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వెల్ బేబీ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అన్వరిబేగం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మిట్టపల్లి పద్మ, దీకొండ ఉమాదేవి పాల్గొన్నారు.

కొనసాగుతున్న బడిబాట

పెగడపల్లి: మండలంలో చేపట్టిన అంగన్‌వాడీ బడిబాట కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా శనివారం అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరభ్యాసం, గర్భిణులకు సీమంతం చేయించారు. చిన్నారుల బరువు, ఎత్తు, కొలతలు తీశారు. అంగన్‌వాడీ సేవలపై సూపర్‌వైజర్లు మహేశ్వరీ, సుభద్ర వివరించారు.

నేడు బుగ్గారానికి మంత్రి 'కొప్పుల' రాక

బుగ్గారం: మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే బీఆర్ క్రికెట్ కప్ ముగింపు పోటీలకు, బోనాల ఉత్సవాల్లో పాల్గొనేందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్ రానున్నట్లు జెడ్పీటీసీ బాదినేని రాజేందర్, సర్పంచ్ మూల సుమలత తెలిపారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


కోరుట్లలోని మద్దుల చెరువు



మద్దుల చెరువు కట్టపై ఏర్పాటు చేస్తున్న వివిధ ఆకృతులు

ఆకర్షణీయంగా ఆకృతులు

కోరుట్లటౌన్: పట్టణంలోని మద్దుల చెరువు కట్టపై నిర్మిస్తున్న ఆకృతులు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. మద్దుల చెరువుకు పర్యాటక శోభ వస్తోంది. చెరువు తీరం ఆహ్లాదం పంచితే, ఆకృతులు అందంగా కనబడుతూ మనసుకు ఆనందాన్ని పంచే విధంగా ఉన్నాయి. ఆయా ఆకృతుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కాగా కొంత మంది పోకిరీలు ఆకృతులను చెడగొడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకుని, ఆకృతులను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కిష్టంపేటలో ఈతవనం దగ్ధం


మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

రాయికల్: మండలంలోని కిష్టంపేటలో శనివారం ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో వంద తాటి చెట్లు, 500 ఈత చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న గీత కార్మికులు జగిత్యాల ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. ఈత, తాటి వనాలు దగ్ధం కావడంతో ఉపాధి కోల్పోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు కోరారు.

ఘనంగా సుపరిపాలన దినోత్సవం

రాయికల్: సీఎం కేసీఆర్ హయాంలోనే మున్సిపాలిటీల్లో సుపరిపాలన అందిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. శనివారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా చేసి రూ.25 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని గుర్తుచేశారు. కార్యక్రమంలో కమిషనర్ సంతోష్‌కుమార్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు


బీమారంలో సుపరిపాలన వేడుకల్లో ప్రజాప్రతినిధులు

బీమారంలో..

కథలాపూర్: బీమారం మండలకేంద్రంలో శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బీమారం గ్రామాన్ని మండలకేంద్రంగా ఏర్పాటు చేశారని సీఎం కేసీఆర్ చిత్రపటానికి గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చెక్కపెల్లి అరుణ, ఎంపీటీసీ పల్లి అర్జున్, ఉపసర్పంచ్ రాజు, వార్డుసభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కథలాపూర్ మండలంలో..

కథలాపూర్: మండలంలోని రాజారాం తండా గ్రామంలో శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజారాం తండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశారని నాయకులు పేర్కొన్నారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీడీవో జనార్దన్, ఎంపీవో గంగాధర్, సర్పంచ్ లవుడ్యా సరిత తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం డబ్బుల కోసం కాంగ్రెస్ వినూత్న నిరసన

మెట్‌పల్లి: ధాన్యం రైతులకు డబ్బుల చెల్లింపుల్లో జాప్యంపై మండలంలోని వేంపేటలో శనివారం కాంగ్రెస్ నాయకులు వినూత్న నిరసన తెలిపారు. గ్రామ శివారులోని కట్ట మైసమ్మ ఆలయం వద్ద మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి నెల రోజులు గడుస్తున్నప్పటికీ వాటికి సంబంధించిన డబ్బులను చెల్లించకపోవడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు అన్ని విధాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుబంధు ఇస్తున్న ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన రుణమాఫీని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. రైతులను ఆదుకోని బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, రాజారెడ్డి, తిరుపతి, నరేందర్, శేఖర్, అజయ్, శశిధర్ ఉన్నారు.


నిరసన తెలుపుతున్న నాయకులు

రాష్ట్ర ప్రజల కలలు సాకారం చేసిన సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాలరూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల కలలను సాకారం చేసిన వ్యక్తి కేసీఆర్ అని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. గతంలో ఏ ఒక్క నాయకుడు ప్రజలకు పరిపాలన సౌకర్యాలు కల్పించలేదని, పదవులు అనుభవించి పబ్బం గడిపారన్నారు. గతంలో జిల్లాస్థాయి అధికారులు కావాలంటే కరీంనగర్‌కు వెళ్లాల్సి వచ్చేదని గుర్తుచేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తున్న వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఉపాధి రంగానికి పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ నవీన్, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంఈవో గాయత్రి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం భవనానికి స్థలం కేటాయించాలి

జగిత్యాల: ముదిరాజ్ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతి శనివారం ముదిరాజ్ మహాసభ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎమ్మెల్యే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ముత్యం మహేశ్, కౌన్సిలర్ పంబాల రాము, ఆరె తిరుపతి, జంగిలి రాజేశ్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

టీఎస్‌సీపీఎస్ఈయూ జగిత్యాల జిల్లా శాఖ, msbadi.com ఆర్థిక సాయంతో ఉచిత మెడికల్ కిట్లు పంపిణీ అభినందనీయమని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంజయ్‌కుమార్ కిట్ల పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మాచర్ల నవీన్, మహేశ్, టీఎస్‌సీపీఎస్ఈయూ, పీఆర్టీయూ, టీఆర్టీఎఫ్, ఎస్టీయూ, టీపీయూఎస్, బీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు దివ్యాంగుల క్షీరాభిషేకం

జగిత్యాలటౌన్: దివ్యాంగుల పెన్షన్ రూ.4016కు పెంచుతూ సీఎం కేసీఆర్ ప్రకటించడాన్ని స్వాగతిస్తూ శనివారం జగిత్యాల ఐడీఓసీలో సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ చిత్రపటాలకు దివ్యాంగులు క్షీరాభిషేకం చేశారు. అంతకుముందు దివ్యాంగులు ఎమ్మెల్యే డా సంజయ్‌కుమార్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనంత ఎక్కువ దివ్యాంగుల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లంకదాసరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అజ్గర్‌ఖాన్, ప్రవీణ్, రాజేష్‌కుమార్, సర్పంచ్ గంగాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం క్షీరాభిషేకం చేశారు. దివ్యాంగుల పింఛన్‌ను రూ. 1,000 పెంచడంపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, సర్పంచ్ సింధూజ, నాయకులు నస్కూరి భాస్కర్, గంగాధర్, బాబశంకర్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గంభీర్‌పూర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, దివ్యాంగులు పెగడపల్లిలో..

పెగడపల్లి: దివ్యాంగుల పింఛన్ రూ. 4116 పెంచుతూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం హర్షనీయమని మండల దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంలో శనివారం సీఎం కేసీఆర్, సంక్షేమశాఖ మంత్రి ఈశ్వర్ చిత్రపటానికి దివ్యాంగులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్, సర్పంచి శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


కోరుట్లరూరల్: మాదాపూర్‌లో క్షీరాభిషేకం

కోరుట్ల రూరల్: మండలంలోని మాదాపూర్‌లో మండల వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వికలాంగులకు పింఛన్ వెయ్యి రుపాయలకు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు మారంపెల్లి భూమయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, నాయకులు, వికలాంగులు పాల్గొన్నారు.

కోట్లాది నిధులతో ధర్మపురిలో అభివృద్ధి పనులు

ధర్మపురి: కోట్లాది రూపాయల నిధులతో ధర్మపురి పట్టణంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కమిషనర్ రమేశ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర క్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో టీయూఎస్ఐడీసీ నిధులు రూ. 25 కోట్లతో గోదావరిలో డ్రెయినేజీ నీరు వెళ్లకుండా ప్రత్యేక పైపులైన్, వైకుంఠ ధామం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రోడ్డు విస్తరణ పనులు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, సీసీరోడ్లు చేపట్టామని, అదే విధంగా 3.45 కోట్ల పట్టణ అభివృద్ధి నిదులతో ఏడు పచ్చ ఆటోలు, జేసీబీ, ట్రాక్టర్, బ్లేడ్ ట్రాక్టర్ల కొనుగోళ్లు చేసామని పేర్కొన్నారు. ఎస్‌జీఎఫ్ 40 కోట్ల నిధులతో రోడ్డు విస్తరణ పనులు, జంక్షన్ అభివృద్ధి, హరిత హారం, వివిధ వార్డుల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, వైస్ చైర్మన్ రామన్న, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సత్తమ్మ

ఘనంగా దశాబ్ది వేడుకలు

మల్లాపూర్: మండలంలోని పాతదాంరాజుపల్లిలో శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళలు, యువతులు, చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల విజేతలకు సర్పంచ్ మైదాసు శ్రీనివాస్ బహుమతులు అందచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల గురించి వివరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుర్మపల్లిలో ముగ్గుల పోటీలు


బహుమతులు అందిస్తున్న జెడ్పీటీసీ అశ్విని

రాయికల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కుర్మపల్లిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. జెడ్పీటీసీ జాదవ్ అశ్విని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల సుమలత, అల్లీపూర్ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి పాల్గొన్నారు.

నియామకం

లయన్స్‌క్లబ్ రీజియన్ కార్యదర్శిగా రుద్ర రాంప్రసాద్

మల్లాపూర్: లయన్స్ క్లబ్ రీజియన్ లెవల్ కార్యదర్శిగా మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్ శనివారం నియమితులయ్యారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ హనుమాండ్ల రాజిరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మల్లాపూర్‌లో రుద్ర రాంప్రసాద్‌ను నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో రుద్ర రాంప్రసాద్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి: మండల కేంద్రానికి చెందిన శ్రీ మల్లికార్జున యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు శనివారం జరిగాయి. సంఘం అధ్యక్షుడుగా బైర కొమురయ్య, ఉపాధ్యక్షుడిగా తోడేటి మల్లయ్య ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం సభ్యులు, కుల పెద్దల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు.

మున్నూరుకాపు సంఘం కార్యవర్గం..

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం సోమన్‌పల్లిలో శనివారం గ్రామ మున్నూరుకాపు సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా మలిశెట్టి రాయమల్లు, ఉపాధ్యక్షుడిగా సిద్దం రాజన్న, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చేనేత ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా లక్ష్మీపతి

కోరుట్ల: జాతీయ చేనేత ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన గాజంగి లక్ష్మీపతి నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లిఖార్జున్, రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన చేనేత ఐక్యవేదిక నాయకులకు లక్ష్మీపతి కృతజ్ఞతలు తెలిపారు.

వీడీసీ చైర్మన్‌గా గజేందర్

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా నేరేళ్ల గజేందర్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కట్ట హన్మాండ్లుగౌడ్, కోశాధికారిగా అందుగుల రమేశ్, సలహాదారులుగా తాండ్ర్యాల బాజన్న, గోపిడి లకుపతిరెడ్డి ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

టీపీజేఎంఏ కార్యవర్గంలో కోరుట్ల వాసులు

కోరుట్ల: తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం కార్యవర్గంలో కోరుట్ల పట్టణానికి చెందిన మాస్టో జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, పీఆర్‌బీఎం జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ నియామకమయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఆకుల రాజేశ్, రాష్ట్ర ఈసీ మెంబర్‌గా పోతని ప్రవీణ్ కుమార్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్, ప్రవీణ్‌లను రాష్ట్ర బాధ్యులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, మహిపాల్ రెడ్డి అభినందించారు.

వృథాగా భగీరథ నీరు


గేట్‌వాల్వ్ నుంచి వృథాగా పోతున్న నీరు

ఇబ్రహీంపట్నం: మండలంలోని అమ్మక్కపేట గ్రామశివారులో మిషన్ భగీరథ నీళ్లు వృథాగా పోతున్నాయి. గేట్‌వాల్వ్ లీకై నీరంతా వృథాగా పోతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోరుట్ల రూరల్: మండలంలోని అయిలాపూర్, మాదాపూర్, పైడిమడుగు గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ట్రాన్స్‌కో రూరల్ ఏఈ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగ దారులు సహకరించాలని కోరారు.

రైతుల గోడు ప్రభుత్వానికి పట్టదా..?

మల్లాపూర్: రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ధర్నాలు చేస్తున్నా.. వారి గోడును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కుందారపు సాయికుమార్ అన్నారు. శనివారం పాతదాంరాజుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు నానావస్థలు పడుతున్నారని దుయ్యబట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను నిండాముంచారన్నారు. ప్రతి క్వింటాల్‌కి 10–15 కిలోల ధాన్యం నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం అమ్ముకున్న ధాన్యానికి 45 రోజులైన డబ్బులు ఖాతాల్లో జమా చేయకపోవడంతో రైతులు రొడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో వేల కోట్లను ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి రైతుల బాధలు కనిపించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా రైతులకు రావాల్సిన ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పేద యువతి పెళ్లికి సత్యసాయి సేవాసమితి సాయం

జగిత్యాలటౌన్: జగిత్యాల పట్టణానికి చెందిన ఆకేని అంజయ్య భూలక్ష్మి కూతురు అనూషకు వివాహం నిశ్చయం కాగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామంటూ సత్యాసాయి సేవాసమితిని ఆశ్రయించారు. స్పందించిన సత్యసాయి సేవాసమితి కన్వీనర్ బట్టు రాజేందర్ సత్యసాయి సేవాసమితి సభ్యుల సహకారంతో వివాహానికి రూ.11వేల రూపాయల విలువైన మంగళసూత్రంతో పాటు వెండిమెట్టెలు, పెళ్లి చీర, మంగళహారతి సెట్, కన్యాదాన తాంబూలం, స్టీలు సామగ్రి అందజేశారు. పెళ్లికి సహకరించిన సత్యసాయి సేవాసమితి సంస్థ ప్రతినిధులకు పెళ్లికూతురు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

మజ్జిగ పంపిణీ

రాయికల్: పట్టణంలోని పాతబస్టాండ్‌లో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం శనివారం 'మా ఊరు ముచ్చట్లు' అనే వాట్సాప్ గ్రూపు సభ్యులు 850 మందికి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరిని ప్రయాణికులు అభినందించారు. కార్యక్రమంలో గ్రూపు సభ్యులు లింగ శ్రీనివాస్, కడకుంట్ల జగదీశ్వర్, బొమ్మకంటి నాగరాజు, రాకేశ్ నాయక్, చంద రాజేశ్, సోహెల్, హుస్సేన్, మున్ను, షాకీర్, గంగాధర్, మల్లిక్, రాకేశ్, అజీమ్ పాల్గొన్నారు.

కళాశాలకు బస్సులు నడిపించాలి

సారంగాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రేచపల్లి నుంచి విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపడానికి ఆర్టీసీ అధికారులు అంగీకరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తెలిపారు. గతేడాది బస్సులు నడపడంతో ఎక్కువ మంది విద్యార్థులు కళాశాలకు వచ్చి చదువుకున్నారని, ఈ విద్యాసంవత్సరం కూడా కళాశాలకు రేచపల్లి నుంచి బస్సులు నడిపించాలని కోరగా, అధికారులు సానుకూల ంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణ, అధ్యాపకులు వేణు, రాజేంధర్, వెంకటేశ్వర్లు, రాజు, సౌజన్య, సుజాత పాల్గొన్నారు.